క్లుప్తంగా

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న సీఐ ఉపేందర్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల గిరిజన విద్యాలయంలో శనివారం దివంగత ఏలె మనోజ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో మనోజ్ తల్లిదండ్రులు నిరంజన్, వేదశ్రీ సమకూర్చిన ప్లేట్లను విద్యార్థులకు సీఐ ఉపేందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రమణారెడ్డి, అజీం, హఫీజ్, పాఠశాల ప్రత్యేకాధికారి పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన ఫ్రెషర్స్ డే



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని పిగ్లీపూర్ గ్రామం అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శనివారం డిప్లొమా విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యం పెట్టుకొని.. ఆ దిశగా పయనించాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని డిప్లొమా ఇన్‌చార్జి వరుణ్‌కుమార్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



ఉపాధ్యాయులైన విద్యార్థులు, తదితరులు

తలకొండపల్లి: మండల పరిధిలోని మెదక్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారారు. ప్రధానోపాధ్యాయులుగా చందన, డీఈఓగా రక్షిత్, డిప్యూటీ డీఈఓగా శివప్రసాద్, ఎంఈఓగా వర్షితలు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ చక్కగా పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, భవిష్యత్తులో ఉపాధ్యాయులు కావాలనే కోరిక ఉందని, ఆ లక్ష్య సాధన కోసం విద్యాభ్యాసం చేస్తామని పేర్కొన్నారు. చక్కగా బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసు లు, రమేష్‌రెడ్డి, శోభారాణి, కమిటీ సభ్యులు శంకర్, విష్ణుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంఠం భూమి హద్దులు గుర్తింపు



హద్దులు పరిశీలిస్తున్న టీపీఓ దేవానంద్

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్‌లో వివాదానికి దారితీసిన గ్రామకంఠం భూమి, దానికి ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 7 హద్దులను శనివారం రెవెన్యూ అధికారు లు సర్వే చేశారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి దేవానంద్ హద్దులను పరిశీలించి సిబ్బంది సహాయంతో హద్దు రాళ్లను నాటించారు.

హన్మంత్‌రెడ్డికి ఘన నివాళి

ఆమనగల్లు: ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తూ నక్సల్స్ తూటాలకు నేలకొరిగిన దివంగత ఎస్ఐ హన్మంత్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హన్మంత్‌రెడ్డి విగ్రహానికి పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐగా హన్మంత్‌రెడ్డి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సీఐ జాలఉపేందర్, ఎస్ఐ సుందరయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, పత్యానాయక్, కౌన్సిలర్ జయరాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, రాములు, మల్లేశ్, శివకుమార్, పురుషోత్తం, ఆనంద్, విజేందర్, అఫ్రోజ్, హన్మంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు కాసం రాంరెడ్డి, సాయిబాబ, ప్రణయ్‌కుమార్, జ్యోతి, లక్ష్మి, సంజన, మహన్య పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం



కడ్తాల్: స్వామివారి కల్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



హాజరైన వివిధ గ్రామాల భక్తులు

- ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం
- భారీగా హాజరైన భక్తులు
- పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ప్రజాప్రతినిధులు

కడ్తాల్ : మండల పరిధిలోని చరికొండ గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారి కల్యాణ మహోత్సవం భక్తుల మధ్య శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. బ్యాండు మేళాలతో పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను గ్రామంలో ఊరేగించి, మంగళ వాయిద్యాల నడుమ ఆలయంలోని కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని పట్టువస్త్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం వేదపండితులు చక్రవర్తి శ్రీనివాసచార్యులు, రామానుజచార్యులు, కృష్ణమాచార్యుల, వేణుగోపాలచార్య, తిరుమలచార్య, కిరణ్ చార్యుల, రామయ్యాచార్యుల వేదమంత్రోచ్చరణల మధ్య రుక్మిణీ సత్యభామ వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం కడురమణీయంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంతో పాటు సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కల్యాణ వేడుకను తిలకించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా మంచినీటి సౌకర్యం, భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్‌లు భారతమ్మ, లోక్యా, ఎంపీటీసీ రాములుగౌడ్, ఉప సర్పంచ్ నరేశ్, ఈఓ మోహన్‌రావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాదేపల్లి రాజుగౌడ్, నాయకులు భీష్మాచారి, బాలకృష్ణగౌడ్, రాజీవ్, ఈశ్వర్‌యాదవ్, మహేందర్ గౌడ్, బల్వంత్‌రెడ్డి, వెంకటయ్య, లక్ష్మయ్య, యాదయ్య ఉన్నారు.

స్వచ్ఛంద సేవలు అభినందనీయం

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



అన్నదానం ప్రారంభిస్తున్న ఆచారి

ఆమనగల్లు: స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమని, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి కొనియాడారు. ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏలె మనోజ్ జ్ఞాపకార్థం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ.. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ పేరుతో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం ప్రశంసనీయమన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడం గొప్ప విషయమన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ చంద్రశేఖర్, జిల్లా చైర్మన్ యాదయ్య, పీఆర్ఓ పాషా, సంయుక్త కార్యదర్శి బాలకృష్ణ, సభ్యులు కొండల్‌రెడ్డి, రమేశ్, రాములు, మధుసూదన్, తిరుపతిరెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమణారెడ్డి, సభ్యులు వెంకటేశ్, శేఖర్, యూనిస్, అజీం, కౌన్సిలర్లు లక్ష్మణ్, శేఖర్, నిరంజన్, వేదశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యత పనులు గుర్తించండి

జీపీ కార్యదర్శులతో ఎంపీపీ సుకన్య

యాచారం: గ్రామాల్లో పన్నులు వసూలు చేసే సమయంలో ప్రాధాన్యత పనులు గుర్తించాలని ఎంపీపీ కొప్పు సుకన్య పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 30 లోపు అన్ని గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని చెప్పారు. కేసీఆర్ సర్కార్ గ్రామాల్లోని అభివృద్ధి పనులకు పైసా నిధులు మంజూరు చేయడం లేదని ఆరోపించారు. ఈజీఎస్ నిధులతోనే అభివృద్ధి పనులు తప్పా.. ప్రత్యేక నిధులేమి లేవన్నారు. పంచాయతీలో డబ్బులు లేక సర్పంచులు అప్పులు చేసి, పరిపాలన చేయాల్సి వచ్చిందని వాపోయారు. వసూలు చేసే పన్నులతోనైనా గ్రామాల్లో ప్రాధాన్యత కింద గుర్తించిన పనులు పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆమె కోరారు.

సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతున్న డీసీపీ

డీసీపీ నారాయణ్‌రెడ్డి

తలకొండపల్లి: పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే ప్రజలతో స్నేహంగా మసులుకుంటూ వారి ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీసు అధికారులకు డీసీపీ నారాయణరెడ్డి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి లా అండ్ ఆర్డర్ గురించి వివరాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లంటే ప్రజల్లో భయం ఉందని, వారితో ఫ్రెండ్లీగా మాట్లాడి, భయాన్ని తొలగించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లను ఆధునిక దేవాలయాలుగా మార్చాల్సిన ఆవశ్యకత పోలీస్ అధికారులపై ఉందన్నారు. గ్రామాల్లో మొబైల్ టీంలు విజిట్ చేసి అనుక్షణం శాంతి భద్రతలను పర్యవేక్షించాలన్నారు. భూ సమస్యలు వచ్చినప్పుడు ఎస్ఓపీ ప్రకారం చూ డాలని, సివిల్ కేసుల్లో ఇన్వాల్వ్ కావద్దని పేర్కొన్నా రు. ఆర్థిక, సైబర్, నేరాలతో పాటు బాల్య వివా హాలపై కళాజాత బృందం సభ్యులచే అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటి పర్యావరణానికి దోహదపడుతూ, పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ కుషాల్కర్, సీఐ ఉపే ందర్, ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లును విద్యాకేంద్రంగా మారుస్తా

- రూ.2.5 కోట్లతో కళాశాల భవన నిర్మాణం
- రూ.2 కోట్లతో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాలిటెక్నిక్ కళాశాల ప్రారంభం
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కళాశాల భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణాన్ని విద్యాకేంద్రంగా మారుస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. కళాశాల భవన నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ విద్యాసంవత్సరానికి అందుబాటులో తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని రూ.2.5 కోట్లతో నిర్మిస్తున్నామని, నిధులు సరిపోకపోతే అదనంగా తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరు చేస్తామని చెప్పారు. ఆమనగల్లులో ప్రస్తుతం వృథాగా ఉన్న బీసీ వసతిగృహాన్ని రూ.2కోట్ల నిధులతో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం బీసీ స్టడీ సర్కిల్‌ను ప్రారంభిస్తామన్నారు. అలాగే, ఆమనగల్లు పట్టణంలో వ్యవసాయ శాఖకు సంబంధించి నూతనంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కార్యాలయం మంజూరైందని ప్రకటించారు. ఏడీఏ కార్యాలయం ఏర్పాటుతో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల రైతులకు సౌకర్యంగా ఉంటుందని ఆయన చెప్పారు. ఆమనగల్లు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు జైపాల్‌యాదవ్ వివరించారు. కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మ, మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, నాయకులు సయ్యద్ ఖలీల్, శ్రీనునాయక్, పంతునాయక్, పురుషోత్తం, శేఖర్, విక్రం, రంజిత్, రామకృష్ణ, వెంకటయ్య, శివకుమార్, రమేశ్, కిరణ్, తోట కృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

హయత్‌నగర్: అన్ని రంగాల్లో టెక్నాలజీ ఎప్పటికప్పుడు కొత్త రూప సంతరించుకుంటుంది. కావునా విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని పలువురు ప్రముఖులు సూచించారు. శనివారం తట్టిఅన్నారంలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన హెచ్‌ఆర్ కాంక్లేవ్ 2023లో పలు కంపెనీల ప్రతినిధులు ప్రసంగించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు కొత్త విషయాలపై దృష్టి సారించాలని, ఇందుకు వివిధ మాధ్యమాలను అనుసరించాలని సూచించారు. సాంకేతికతకు అనుగుణంగా కళాశాలలు ల్యాబ్‌లు, యంత్రపరికరాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో డాటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈఓ శ్రీరాం బిరదవోలు, యునైటెడ్ హెల్త్‌గ్రూప్ హెచ్‌ఆర్ డైరెక్టర్ మయాంకా గుప్తా, టెక్ మహేంద్రా గ్లోబల్ హెడ్ వినయ్ అగర్వాల్, సోమసుందర్ కొండూరి, ఏడీపీ సీనియర్ డైరెక్టర్ సోమసుందర్, హనీవెల్ ఇంజినీరింగ్ మేనేజర్ దనుంజయకుమార్‌లు ప్రసంగించి తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సాయి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ రాములునాయక్, సిబ్బంది

కడ్తాల్: మండల పరిధిలోని గోవిందాయిపల్లి తండా అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందుతున్న సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములునాయక్, అంగన్‌వాడీ టీచర్ నీలవేణి, ఉపాధ్యాయురాలు అరుంధతి, కార్యదర్శి ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు



రోడ్డుకు మట్టిపోసి చదును చేసిన కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్– వెంకటాపూర్ గేట్ నుంచి పడకల్ వరకు బీటీరోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంతం నుంచి వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారు. దేవుని పడకల్ ప్రజలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోకూరి ప్రభాకర్‌రెడ్డిని కలిసి రోడ్డు మరమ్మతు పనులు చేయించాలని కోరారు. స్పందించిన ప్రభాకర్‌రెడ్డి శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ట్రాక్టర్ల ద్వారా మట్టి పోయించి రోడ్డును చదును చేయించారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభాకర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, అజీం, రవీందర్ యాదవ్, సత్యం, తిరుపతి, ప్రవీణ్, శ్రీను, కృష్ణ, రమేష్, బిక్షపతి పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కడ్తాల్: ఎక్వాయిపల్లి రోడ్డు నుంచి గోవిందాయిపల్లికి వచ్చే రహదారిని ఆక్రమణల భారీ నుంచి రక్షించాలని గోవిందాయిపల్లి గ్రామస్తులు శనివారం మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవిందాయిపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎక్వాయిపల్లి రోడ్డు నుంచి గోవిందాయిపల్లి వచ్చే రహదారిని 30 సంవత్సరాల క్రితం గ్రామస్తులందరం కలిసి ప్రభుత్వ సహకారంతో రోడ్డు వేయడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం సర్వే నంబర్ 109, 107,106ల్లో ఉన్న రైతులు ఇటీవల రోడ్డును జేసీబీతో పగుల కొట్టి రోడ్డును ఆక్రమించారని వాపోయారు. దీంతో గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెంటనే అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో గ్రామస్తులు కోరారు. సర్పంచ్ రవీందర్, శేఖర్‌గౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



ఆర్థిక సాయం చేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన అమాడెల్లి అనారోగ్యంతో బాధపడుతూ, శనివారం ఉదయం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని స్థానిక ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఎంపీటీసీ రూ.5 వేలు సాయం అందించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

పేదింటి యువతి వివాహానికి చేయూత

కడ్తాల్: కడ్తాల్ మండలం గానుగుమార్లతండా గ్రామ పంచాయతీకి చెందిన కవిత–ధన్‌రాజ్ దంపతుల కూతురు సరస్వతి వివాహానికి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చేయూతనందించింది. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతి తల్లిదండ్రులకు ట్రస్ట్ చైర్మన్, స్థానిక జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ రూ.10 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రియా, ఉప సర్పంచ్ శారద, నాయకులు పాండునాయక్, రాజు, కృష్ణ, శ్రీను, రాజా నాయకులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని నిరుపేద కుటుంబానికి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ చేయూతనందించారు. పట్టణంలోని నవ చైతన్య కాలనీకి చెందిన శేఖర్, కవిత కుటుంబానికి శనివారం ఒగ్గు మహేశ్ రూ. 5 వేలు, ఇతర సామగ్రి అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీను, చిన్నజంగయ్య, ఒగ్గు జంగయ్య, నరేశ్, మహేశ్, రాజు, రాఘవేందర్, రాజేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

మీ కష్టాల్లో తోడునీడగా ఉంటా..

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



రాందాస్‌పల్లిలో కల్లు పోస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: 'నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా తోడునీడగా ఉంటా' అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంచిరెడ్డి చేపట్టిన 'ప్రగతి నివేదన' పాదయాత్ర శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీలోని చింతపల్లిగూడ, రాందాస్‌పల్లి వార్డుల్లో సాగింది. ఇంటింటికీ తిరిగి సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. చింతపల్లిగూడ, రాందాస్‌పల్లిలకు బస్సు సౌకర్యం లేదని ప్రజలు చెప్పడంతో.. ఎమ్మెల్యేతో బంటి మాట్లాడారు. ముస్లింలకు శ్మశాన వాటిక కావాలని అడగగా.. ఎమ్మెల్యేతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువత క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలని కోరుతూ క్రికెట్ , వాలీబాల్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ కళమ్మ జంగయ్య, కౌన్సిలర్లు శ్రీనివాస్, కృష్ణంరాజు, సంధ్య, నాయకు లు వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీశైలం, నరేష్, రాంరెడ్డి, శ్రీనివాస్, జంగారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, పోచ య్య, శివశేఖర్, నర్సింహా, శివ, జంగయ్య, జంగారెడ్డి, రాజు, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కేంద్రం వత్తాసు

సీపీఎం నేతలు జాన్‌వెస్లీ, భాస్కర్ ధ్వజం



మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

ఇబ్రహీంపట్నం: ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్ ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలోని పాష నరహరి స్మారక కేంద్రంలో శనివారం పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ.. చిన్నచిన్న వజ్రాల వ్యాపారం చేసుకొని జీవించే అదానీకి దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఆక్రమాలకు అడ్డుకట్ట వేసే శక్తులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములను లాక్కునేందుకు ప్రభుత్వం చూస్తుందన్నారు. ధరణి వైబ్సైట్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. పేదల భూములు లాక్కుంటున్న ప్రభుత్వం వారికి సరైన నష్టపరిహారం చెల్లించడం లేదని ఆరోపించారు. ఫార్మాసిటీలో భూబాధితులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఆర్డీఓ, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై భూములను కొల్లగొట్టారని మండిపడ్డారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు యాదయ్య, సామేల్, మధుసూదన్‌రెడ్డి, జగదీశ్, సిహెచ్ జంగయ్య, నర్సింహా, నర్సింహా, గోరెంకల నర్సింహా, కిషన్, అంజయ్యలు పాల్గొన్నారు.

విజయ్‌బాబును గెలిపించండి

మంచాల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయ్‌బాబును గెలిపించాలని బీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. శనివారం మండలంలోని మంచాల, లింగంపల్లి, తాళ్లపల్లి గూడ, కేజీబీవీ మంచాల, ఆరుట్ల మోడల్ స్కూల్, జాపాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీటీఎఫ్, టీపీటీఎఫ్, బీవీవీ, టీబీయూఎస్ సంఘాలు బలపర్చిన మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల అభ్యర్థి వినయ్‌బాబుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే నాయకుడినే గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దామోదర్, ఉపాధ్యక్షుడు కంభాల పల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.